అసాంఘిక శక్తులను

ఉక్కుపాదంతో అణిచివేయాలి

- గంజాయిపై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు

02

www.aksharadarbar.com

సోమవారం 22, జూలై 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :143 | పేజీలు : 05 | వెల : 05

స్థానికంపైనే గురి !

- ఈనెల 28న వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు..
- హాజరుకానున్న అగ్రనేత రాహుల్ గాంధీ..
- ఢిల్లీలో రాహుల్, ప్రియాంక, ఖర్గేను క లిసి ఆహ్వానం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు
- రుణమాఫీతో రైతుల్లో హర్షం..
- రాష్ట్రంలో హస్తానికి అమాంతం హైప్
- మొన్నటి దాకా బీఆర్ఎస్ కు ప్రధాన ఓటు బ్యాంకుగా రైతులు..
- రుణమాఫీతో గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్‌కు షిఫ్ట్..!

లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమైన కాంగ్రెస్

పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ గురి పెట్టింది. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లను కైవసం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. రైతు రుణమాఫీతో వచ్చిన మైలేజీని అనుకూలంగా మలుచుకొని ఎన్నికల్లో విజయం సాధించాలని హస్తం పార్టీ యోచిస్తోంది. ఏడాదిలోపే రుణమాఫీని చేసి చూపామని చెప్పుకునేందుకు వరంగల్‌లో భారీ సభను నిర్వహిస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలోనే రుణమాఫీని కాంగ్రెస్ ప్రకటించడంతో అక్కడే కృతజ్ఞత సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సభ నుంచే లోకల్‌బాడీ ఎన్నికలకు సైరన్ మోగించడానికి సిద్ధమవుతున్నారు. ఈక్రమంలోనే సోమవారం సాయంత్రం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కలిశారు. వరంగల్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఇందుకు రాహుల్ ఓకే చెప్పినట్లు సమాచారం. ఆగస్ట్ 3న రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లబోతున్న నేపథ్యంలో, ఆలోపే (ఈనెల 28న) వరంగల్‌లో భారీ సభను నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు యోచిస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

పాండవుల గుట్టల్లో జల కళ...

- ఉప్పొంగి పోస్తున్న జలపాతాలు
- పర్యాటకుల సందడి

వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రకృతి పచ్చని అందాలు.. జలపాతాల సోయగాల కోసం ప్రకృతి ప్రేమికులు బయలుదేరుతారు.రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని పాండవుల గుట్టల జలపాతాలకు పర్యాటకుల తాకిడి తాకింది.గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, చెరువులు, వంకలు జల కళలను సంతరించుకున్నాయి. దీంతో జలపాతాలు పొంగిపొర్లుతున్నాయి.పాండవుల గుట్ట,భూగులోని గుట్టల్లో ఉన్న జలపాతాలు చూడచక్కని దృష్యాలు గా మారాయి. - అక్షర దర్బార్, రేగొండ

04

నిండుకుండలా పాకాల చెరువు

22.7 ఫీట్లకు చేరిన పాకాల సరస్సు నీటి మట్టం

03

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షా లకి నర్సంపేట డివిజన్ లోని ఖానాపూర్ మండలం పాకాల సరస్సు నిండుకుండలా కళకళలాడుతోంది. వరంగల్ జిల్లాలోని మధ్యతరహా నీటి ప్రాజెక్టు పాకాల సరస్సు కు వచ్చి చేరుతున్న నీటితో మత్తడి ప్రాంతంలో 22.7 ఫీట్లకు చేరినట్లు అధికారులు తెలిపారు. ఇలానే వర్షా లు కురిస్తే రెండు మూడు రోజులలో మత్తడిపడే అవకాశం ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాకాల సరస్సు నీటి మట్టం రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆయకట్టు కింద ఉన్న రైతులకు రెండు పంటలకు డోకలేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

—అక్షర దర్బార్, నర్సంపేట

స్థానికంపైనే గురి !

- లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమైన కాంగ్రెస్ అధిష్టానం
- పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు
- ఈనెల 28న వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు..
- హాజరుకానున్న అగ్రనేత రాహుల్‌గాంధీ..
- ఢిల్లీలో రాహుల్‌ను కలిసి ఆహ్వానం పలికిన సీఎం, మంత్రులు
- రుణమాఫీతో రైతుల్లో హర్షం..
- రాష్ట్రంలో హస్తానికి అమాంతం హైప్
- మొన్నటి దాకా బీఆర్ఎస్‌కు ప్రధాన ఓటు బ్యాంకుగా రైతులు..
- రుణమాఫీతో గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్‌కు షిఫ్ట్..!

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ గురి పెట్టింది. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లను కైవసం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. రైతు రుణమాఫీతో వచ్చిన మైలేజీని అనుకూలంగా మల్చుకొని ఎన్నికల్లో విజయం సాధించాలని హస్తంపార్టీ యోచిస్తోంది. ఓవైపు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేల చేరికలు.. మరోవైపు రైతు రుణమాఫీతో అన్నదాతల సంబురాలతో కాంగ్రెస్ ఫుల్ జోష్‌లో ఉంది. అసలు కాంగ్రెస్ రుణమాఫీ అమలు చేయలేదని, అది సాధ్యం కాదని విపక్ష పార్టీలు పెద్దఎత్తున విమర్శలు చేశాయి. బీఆర్ఎస్ నేత హరీష్ రావు రాజీనామా సవాల్ సైతం విసిరారు. వీటన్నంటినీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అమలు ప్రక్రియను మొదలుపెట్టారు. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని గట్టి పట్టుదలతో ముందుకుసాగుతున్నారు. దీంతో తెలంగాణలో రేవంత్, కాంగ్రెస్ గ్రాఫ్ మరింతగా పెరిగిందనే అంచనాలు ఉన్నాయి. ఇదే ఊపుతో స్థానిక ఎన్నికలకు వెళ్తే పార్టీకి తిరుగు ఉండదని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోపే రుణమాఫీని చేసి చూపామని చెప్పుకునేందుకు వరంగల్‌లో భారీ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ రైతు డిక్టరేషన్ సభలోనే రుణమాఫీని కాంగ్రెస్ ప్రకటించడంతో అక్కడే కృతజ్ఞత సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సభ నుంచే లోకల్‌బాడీ ఎన్నికలకు సైరన్ మోగించడానికి సిద్ధమవుతున్నారు. నిన్న ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నేడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలవనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. మంత్రులు భట్టి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వరంగల్ సభకు రావలసిందిగా ఆహ్వానం పలకనున్నారు. రాహుల్ గాంధీతో పాటు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలను సభకు ఆహ్వానించనున్నారు. ఆగస్ట్ 3న రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లబోతున్న నేపథ్యంలో, ఆలోపే (ఈనెల 28న) వరంగల్ సభను నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు యోచిస్తున్నారు.

రుణ మాఫీతో సంబురాలు...

పంట రుణాల మాఫీతో తెలంగాణ పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈనెల 18న అట్టహాసంగా తొలి విడతలో ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా రూ. లక్ష వరకు మాఫీచేయడంతో అన్నదాత మురిసిపోయాడు. ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ర్యాలీలు నిర్వహించిన రైతులు .. పటాకులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు. రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు. ఒకేసారి లక్ష అప్పు మాఫీ

కాంగ్రెస్ చీఫ్ ఖర్గేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎం

కావడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టంగా పలువురు రైతులు అభివర్ణిస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన రైతు రుణమాఫీ నిధులు ఖాతాల్లో జమ కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిచేకూర్చడంపై హైదరాబాద్ సహా ప్రతి జిల్లాల్లోనూ సంబురాలు హోరెత్తాయి. బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్న పదేండ్లు రైతులు ఆ పార్టీకి అండగా నిలిచారు. రైతుబీమా, రైతుబంధు లాంటి పథకాలతో బీఆర్ఎస్ వైపు మళ్లారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తంచ ◌స్తున్నారు. రుణమాఫీ అమలుతో రైతుల ఓట్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు షిఫ్ట్ కానున్నాయని హస్తం నేతలు లెక్కలేసుకుంటున్నారు. ఈక్రమంలోనే స్థానిక ఎన్నికలకు వెళ్తే పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తంచేస్తున్నారు.

28న రాహుల్ వరంగల్ సభ ?

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు నేపథ్యంలో వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కృతజ్ఞత సభ ఈనెల 28న జరిగే అవకాశం ఉంది. ఆగస్టు 3న సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈలోపే సభ నిర్వహించాలన్న పట్టుదలతో ఉన్నారు. కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ హాజరుకానున్నారు. రాహుల్‌ను ఆహ్వానించేందుకు రేవంత్‌రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు శనివారమే ఢిల్లీకి చేరుకున్నారు. సోమవారం ఈ ముగ్గురూ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా రావాలంటూ రాహుల్ గాంధీని కలిశారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమవగా.. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అటు పార్లమెంటు, ఇటు అసెంబ్లీ సమావేశాలకు ఇబ్బంది రాకుండా ఈనెల 28న ఆదివారం వరంగల్ కృతజ్ఞతా సభను నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాహుల్‌గాంధీతో రేవంత్ భేటీ తర్వాత దీనిపై స్పష్టత రానుంది. మరోపక్క.. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. రెండో రోజు సీఎం రేవంత్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, పార్టీ వ్యవహారాలపై పార్టీ పెద్దలతో సుదీర్ఘ మంతనాలు జరపనున్నారు.

కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకాగాంధీని కలిసి పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం,

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేయాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి విక్రయాలు, సేవించడాన్ని ఉక్కుపాదంతో అణివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశం సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్ లో ఉన్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అలాగే కేసు నమోదయిన వారంరోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని. స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో ఉన్న కేసుల్లో బాధితులకు వీలైనంత వరకు న్యాయం చేయాలని, పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, ఆపరహణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని, గతంలో నమోదైన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీ విభాగంతో కలిసి పనిచేయాలని, రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనిఖీలు చేపట్టాలని, ట్రిపుల్ సి విభాగం నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ ఝా తెలియజేసారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

హాజరైన పోలీస్ ఉన్నతాధికారులు

వీడని ముసురు..!

- ఐదు రోజులుగా కురుస్తున్న వాన
- కల్వర్టులు పొంగుతుండడంతో స్తంభించిన ప్రజా రవాణా
- కాటారం మార్కెట్ పై తీవ్ర ప్రభావం
- గంగారం, గుండ్రాతిపల్లి గ్రామలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

అక్షర దర్బార్,కాటారం : కాటారం సబ్ డివిజన్ ప్రాంతాన్ని ముసురు వీడట్లేదు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షానికి కాటారం పరిధి మండలాల్లో చెరువులు మత్తళ్లు దూకుతుండగా.. కల్వర్టులు పొంగి ప్రజా రవాణాకు అంతరాయం ఏర్పడుతుంది. ఆదివారం కాటారం మండలంలోని గంగారం, గుండ్రాతిపల్లి గ్రామాలను అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. కల్వర్టులను పరిశీలించారు. ముసురు వీడకపోవడంతో కనీస నిత్యవసర సరుకులు అందలేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా దీని ప్రభావం కాటారం మార్కెట్ పై పడింది. దీంతో కాటారం మండల కేంద్రం బోసిపోయింది.

కల్వర్టును పరిశీలిస్తున్న అధికారులు

మేడిగడ్డ బ్యారేజీని పరిశీలిస్తున్న పుట్టమధు

- పదిలక్షల క్యూసెక్కుల నీళ్లకు తట్టుకుని నిలబడ్డది
- బ్యారేజ్ బూచి చూపి లక్ష ఎకరాలను ఎండిబెట్టిండ్లు
- లక్ష కోట్ల అవినీతి జరిగిందని బదనాం చేసిండ్లు
- మూసీనదికి మూడు సార్లు రేట్లు పెంచిన ఘనత కాంగ్రెస్‌దే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెసోళ్లు కళ్లు తెరువాలే..

అక్షర దర్బార్, మహాదేవపూర్ : కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్లు కుంగిపోతే ప్రాజెక్టు పని అయిపోయిందని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పాలకులు కళ్లు తెరిచి చూడాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ ను ఆయన సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడిన మేడిగడ్డ బ్యారేజ్ చరిత్ర సృష్టిస్తోందన్నారు. అలాంటి బ్యారేజ్ ను బూచి చూపి మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ సర్కార్‌ను బదనాం చేయాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోతే లక్ష కోట్ల అవినీతి జరిగిందని బదనాం చేశారని, అసలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.83వేల కోట్ల ఖర్చు అయిందన్నారు. ఇందులో మూడు బరాజ్‌లు, వేల కిలోమీటర్ల పైప్‌లైన్‌లు, టన్నెల్‌లు, సబ్ స్టేషన్‌లతో పాటు భూసేకరణ కూడా ఉందన్న విషయాన్ని గుర్తించకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలకు ఈ విషయం తెలియకుండా కేవలం మేడిగడ్డ బరాజ్‌కే లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు నమ్మించి ప్రజల ముందు దోషిగా నిలబెట్టే కుట్ర చేశారన్నారు. మేడిగడ్డ బరాజ్ లో 85గేట్లు 86 పిల్లర్ల నిర్మాణానికి రూ.3600కోట్లు ఖర్చు అయ్యాయని, అందులో రెండు పిల్లర్లకు క్రాక్ వస్తే లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీ నదిని ముందుకు తీసుకువచ్చి ఒకసారి రూ.50వేల కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.70వేల కోట్లు అని మరోసారి సీఎం ఏకంగా లక్షా యాభై వేల కోట్లు అంచనా అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఆరు మాసాల పాలనలో ఒకనదికి మూడుసార్లు అంచనాను పెంచడం కాంగ్రెస్ కే దక్కిందన్నారు. బరాజ్ బూచి చూపి లక్షల ఎకరాలను ఎండిబెట్టారని, లక్షలాది మంది రైతులను రోడ్డున పడేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేకూరలేదని ఎంతో మంది విమర్శలు చేశారని, కానీ ప్రాజెక్టును ఖాళీ చేసిన తర్వాత భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు వేస్తే 800ఫీట్లకు పడి పోయిన విషయాన్ని గుర్తించి ప్రాజెక్టు గొప్పతనం రైతులకు అర్థం అయిందని అన్నారు. తెలంగాణకు అన్నం పెట్టేది కాళేశ్వరం ప్రాజెక్టు అని ఆనాడు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని ఆయన గుర్తు చేశారు. పది లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహంలో ఒక్క పిల్లరు కదల లేదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి చూడాలని ఆయన హితవు పలికారు. ఆయన వెంట మహాదేవపూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, మోహన్ రెడ్డి, ఆన్కారి ప్రకాష్, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

పట్టణ అభివృద్ధికి పాటుపడుదాం

నర్సంపేట మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, నర్సంపేట : రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధికి పాటుపడాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మాట్లాడారు. పట్టణంలో నిరంతరం మంచినీటి సరఫరాకు రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వర్షాల కారణంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి రూ.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు టెండర్ పూర్తయిందని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సమావేశంలో చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : దొంతి

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని జెడ్పీ హైస్కూల్లో వనమహోత్సవం చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మొక్కలు నాటి, మాట్లాడారు. వనమహోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. అనంతరం హైస్కూల్ ను పరిశీలించి ప్యూరిఫైడ్ మిషన్ తో పాటు బోరు మోటారును సాంక్షన్ చేయిస్తున్నట్లు తెలిపారు.

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం..

- అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ
- పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్, ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి వర్షాకాలంలో జిల్లాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాల కోసం కంట్రోల్ రూం నంబర్లు 9030632608, 18004251123 కు కాల్ చేయాలని కోరారు. ఎమ్మెల్యే

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. జిల్లాలో వాగుల ప్రవాహం అధికంగా ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. జిల్లాలో అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా వాటర్ బోట్, శిక్షణ పొందిన సిబ్బందిని అందుబాటులో ఉంచామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణ రావు, డీఆర్డీఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు వెంకటేశ్వర్లు, తిరుపతి, యాదగిరి, బిట్లా తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి : ఎస్పీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : డ్రగ్స్ రహి త సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చదువుకునే వయసులో యువత చె డు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉ న్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడయినా గంజాయి సేవించినా, అమ్మినా, రవాణా చేసినా, ఏదేని డ్రగ్స్ సమాచారం గురించి తెలిస్తే 87126 58111 కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

అక్షర దర్బార్, మహాదేవపూర్: భారీ వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. సోమవారం 11 మీటర్లకు నది ప్రవాహం చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. స్థానిక తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎస్సై చక్రపాణి పుష్కర ఘాట్ వద్ద ఉన్న చిరు వ్యాపారుల షాపులను అక్కడి నుంచి తీసివేయించారు. ముందు జాగ్రత్త చర్యగా గోదావరి నదిలోకి ఎవరిని ప్రవేశించకుండా, షాపు యజమానులతో మాట్లాడి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఎస్సై చక్రపాణి పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

నిండుకుండలా పాకాల సరస్సు

22.7 ఫీట్లకు చేరిన సరస్సు నీటి మట్టం

అక్షర దర్బార్, నర్సంపేట : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకి నర్సంపేట డివిజన్ లోని ఖానాపూర్ మండలం పాకాల సరస్సు నిండుకుండలా కళకళలాడుతుంది. వరంగల్ జిల్లాలోని మధ్యతరహా నీటి ప్రాజెక్టు పాకాల సరస్సుకు వచ్చి చేరుతున్న నీటితో మత్తడి ప్రాంతంలో 22.7 ఫీట్లకు చేరినట్లు అధికారులు తెలిపారు. పాకాల సరస్సు నీటి మట్టం రోజురోజుకి పెరుగుతుండడంతో ఆయకట్టు కింద రెండు పంటలకు ఢోకా లేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పాండవుల గుట్టల్లో జల కళ

- ఉప్పొంగిపోస్తున్న జలపాతాలు
- పర్యాటకుల సందడి.

అక్షర దర్బార్, రేగొండ: వర్షాకాలం వచ్చిందంటే చాలు పచ్చని ప్రకృతి అందాలు.. జలపాతాల సోయగాల కోసం ప్రకృతి ప్రేమికులు బయలుదేరుతారు. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని పాండవుల గుట్ట జలపాతాలకు పర్యాటకుల తాకిడి మొదలైంది. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో జల పాతాలు పొంగిపొర్లుతున్నాయి. పాండవుల గుట్ట, భుగులోని గుట్టల్లో ఉన్న జల పాతాలు చూడచక్కని దృశ్యాలు గా మారాయి. దీంతో పర్యాటకులతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. జలపాతం వద్ద నీటిధారలను తిలకించిన సందర్శ కులు తన్మయంతో సందడి చేస్తున్నారు.

జలపాతంలో సందడి చేస్తున్న పర్యాటకులు

రేపు బీఆర్ఎస్ఎల్పీ భేటీ..

బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

హైదరాబాద్, అక్షరదర్బార్ : బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్షం మంగళవారం సమావేశం కానుంది. శాసనసభ వాయిదా పడిన అనంతరం రేపు మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ఎల్పీ భేటీ జరగనుంది. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ హాజరు కావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. రేపు ఉదయం 11 గంటలకు శాసనసభలో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగం చేయనున్నారు. అనంతరం సభ వాయిదా పడనుంది. బీఏసీ సమావేశంలో అసెంబ్లీ నిర్వహణ తేదీలను ఖరారు చేయనున్నారు. ఈనెల 25న అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఉదయం 9 గంటలకు శాసనసభలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తెలుపనున్నారు.

దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి

హన్మకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య

అక్షర దర్బార్, పరకాల : వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. నడికూడ మండలం కంఠాత్మ కూర్ గ్రామ శివారులో నిర్మాణంలో రోడ్డు, అదేవిధంగా చలివాగు వంతెనను కలెక్టర్ సోమవారం పరిశీలించి, వివ రాలను ఆర్అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఇతర అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ సాయంత్రంలోగా రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చే యాలని ఎన్.హెచ్ డీఈ కిరణ్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, నడికూడ, పరకాల తహసీ ల్దార్లు నాగరాజు, భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నరసిం హ, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ డీఈ ఎండీ గౌస్, ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

వరద ముప్పు ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్

పేదలకు వరం కళ్యాణ లక్ష్మి

మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్,కేసముద్రం: కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం పేదలకు వరం లాంటిదని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యా యంలో 31 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, దస్రు నాయక్, బట్టు శ్రీను, ముదిగిరి సాంబయ్య, ఎమ్మార్వో దామోదర్, ఎంపీడీవో రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

ఆశావర్కర్ల ధర్నా

హన్మకొండ, అక్షరదర్బార్ : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటీయూ హనుమ కొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ బంగ్లా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. గంటపాటు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా ఎగ్జామ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

మామ దహన సంస్కారాలకు వెళ్లి అల్లుడు మృతి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మామ దహన సంస్కారాలకు వెళ్లి అల్లుడు మృతి చెందిన ఘటన మండలంలోని అంబటిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం.. అంబటిపల్లి గ్రామానికి చెందిన కొమ్మెరి లాలయ్య మృతిచెందగా అదే గ్రామానికి చెందిన అతడి అల్లుడు బింగి శేఖర్ మామ దహన సంస్కా రానికి వెళ్లి చెరువులో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు మునిగి పోయి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి బింగి కిష్టయ్య దర్యాప్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చలివాగు ప్రాజెక్టు నుండి నీటి విడుదల

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : శాయంపేట మండలం జోగంపల్లి శివారులోని మధ్యతరహా ప్రాజెక్ట్ చలివాగు నుం డి సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయకట్టు కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే గండ్ర మాట్లాడుతూ.. ప్రాజెక్టు కింద మొత్తం 3046 ఎకరాల పం ట పొలాలకు నీటిని అందించనున్నట్లు తెలిపారు. కాలువల ద్వారా జోగంపల్లి, పెద్దకోడెపాక, కొప్పుల గ్రామాలతో పాటు గోరికొత్తపల్లి మండలంలోని రాజక్కపల్లి, చిన్నకోడెపాక, దామరంచపల్లి, చెన్నాపూర్ గ్రామాల రైతులకు సాగు నీటిని అందించనున్నట్లు తెలిపారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

అక్షర దర్బార్, కేసముద్రం : కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికి పండ్ల అశోక్ అన్నారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్, గద్దం బాలకృష్ణ పాల్గొన్నారు.

అడవిలో చిక్కుకున్న పోలీసు బలగాలు

హెలిక్యాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలింపు

ములుగు, అక్షరదర్బార్ : అడవిలో చిక్కుకున్న పోలీసు బలగాలను హెలిక్యాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. వారం కింద ములుగు జిల్లా వాజేడు మండలం సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్ అడవుల్లోకి కూంబింగ్ నిమిత్తం వెళ్లిన పోలీసులు అడవిలోనే చిక్కుకున్నారు. ఎలిమిడి ఎన్‌కౌంటర్‌లో పాల్గొని తిరుగు ప్రయాణంలో వర్షాలు విపరీతంగా కురవడంతో వాగులు వంకలు ఉధృతంగా పారుతుండటంతో వాజేడు మండల పరిధిలోని పెనుగోలు గుట్టల్లో చిక్కుకుపోయారని తెలిసింది. నడవలేని స్థితిలో ఉన్నారన్న విషయం తెలుసు కున్న పోలీసు యంత్రాంగం హుటాహుటిన హెలికాప్టర్ సాయంతో పోలీసులను వాజేడు మండలం మండపాక గ్రామానికి తరలించి వైద్య చికిత్స నిర్వహిస్తు న్నారు. మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా దవాఖానకు తరలించారు.

సురక్షిత ప్రాంతానికి తీసుకువస్తున్న పోలీసులు

వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి
- మెడికల్ కాలేజీ పురోగతిపై సమీక్షా సమావేశం

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణం పూర్త యినందున ఆగస్టు ఆరంభం నుండి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి నర్సంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఆసుపత్రి సమీపంలోని మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా మంచినీటి సరఫరా కల్పించాలని మిషన్ భగీరథ అధికారు లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, టీజీఎంఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ రాజు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రిన్సిపాల్ గోపాల్, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణా రెడ్డి, మెటర్నిటీ హాస్పిటల్ పీఓ పద్మశ్రీ అసోసియేట్ ప్రొఫెసర్లు రమేష్, ఉషారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారదాదేవి